పంటలపై ఏనుగుల దాడి

ప్రజాశక్తి - బంగారుపాలెం: పంటల ఏనుగులు దాడి చేసిన సంఘటన శుక్రవారం రాత్రి మండలంలోని వెలుతురు చేను గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన జగన్నాథం ,గణేష్, కాలప్ప వరిపైర్లన ధ్వంసం చేసి కోత దశలో ఉన్న పంటను నష్టం చేశాయని ఆరుగాలం కష్టపడి సాగు చేసిన పంట ఏనుగులు ధ్వంసం చేయడం చాలా బాధాకరంగా ఉందని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే నష్టపరిహారం తక్కువగా ఉండడంతో తిరిగి పెట్టుబడులు పెట్టలేక పంటలను సాగు చేయలేక అవస్థలు పడుతున్నట్టు రైతులు తెలిపారు. ఏనుగులను తరలించేందుకు వెళుతున్న గ్రామానికి చెందిన తంగరాజుకు గాయాలయ్యాయి.

గాయపడ్డ తంగరాజు

ఏనుగులు ధ్వంసం చేసిన వరి పైరు

18 ఏళ్ల 'మా సేవ' అంతేనా..!

రాజకీయ చదరంగంలో బలయ్యాం. 2003లో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు మీ సేవ కేంద్రాలను చంద్రబాబునాయుడు ప్రారంభించారు. 2020లో సచివాలయ వ్యవస్థ తీసుకొచ్చేందుకు అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మమ్మల్ని కూకటివేళ్లతో పెకలిస్తూ మా బతుకుపై కొట్టారు. ఉన్నపళంగా మమ్మల్ని ఉద్యోగాల్లోంచి తొలగించేశారు. 607 మంది ఉద్యోగులం దిక్కుతోచక కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తూ వచ్చాం. యువగళం పాదయాత్రలో చంద్రబాబునాయుడు మళ్లీ మా బతుకుల్లో ఆశలు నింపారు. అధికారంలోకి వచ్చిన వెంటనే న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 19 ఏళ్లయ్యింది. పట్టించుకోలేదు. అందుకే తిరుపతి గరుడ సర్కిల్ నుంచి అమరావతి వరకూ పునర్జీవన సైకిల్‌యాత్ర చేపట్టాం.

19 నెలలుగా 'మీసేవ' కార్మికుల ఆవేదన

నేటినుంచి పునర్జీవన సైకిల్ యాత్ర

కూటమి హామీలను తక్షణం అమలు చేయాలి

16-19 తేదీల్లో విజయవాడలో రిలేదీక్షలు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

2003లో అప్పట్లోనూ ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబునాయుడు ప్రజలకు మెరుగైన సేవలు, ఈ గవర్నెన్స్ పాలన అందించేందుకు మీసేవను ప్రారంభించారు...18 ఏళ్ల పాటు 170 అర్బన్ 'ఇ' మీ సేవ కేంద్రాలలో 467 సేవలు అందించారు. ప్రభుత్వానికి కమీషన్ రూపంలో ఏడాదికి 145 కోట్లు ఆదాయం వచ్చేది. ప్రభుత్వ శాఖలకు ఏడాదికి 4వేల కోట్ల ఆదాయం వచ్చేది. యూజర్ ఛార్జీల రూపంలో మరో 30 కోట్లు సమకూర్చాం. మొత్తం 607 మంది ఉద్యోగులు విధులు నిర్వహిస్తూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య అనుసంధానంగా ఉండేవాళ్లం. 2011లో అప్పటి ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి మీ సేవ పేరు మార్చి ఈసేవగా మార్చారు. రెవెన్యూ, విద్యుత్, ఇంటిపన్నులు, భూగర్భడ్రైనేజీ పనులతో పాటు, జనన మరణ సర్టిఫికెట్లు, పట్టాదారు పాసు పుస్తకాలు, భూరికార్డులు, ఆధార్‌కార్డులతో పాటు రేషన్‌కార్డులూ ఇచ్చేవాళ్లం. వైసిపి హయాంలో 2020లో సచివాలయ వ్యవస్థ తీసుకొచ్చేందుకు ఈ సేవ ఉద్యోగులను తొలగించారు. రాష్ట్రవ్యాప్తంగా 607 మంది బలయ్యాం. తొలగించవద్దని, ఇతర శాఖలకైనా బదిలీ చేయాలని వేడుకొన్నా జగన్మోహన్‌రెడ్డి పట్టించుకోలేదు. గత్యంతరం లేక కూలి పనులు సైతం చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నాం. అయితే కూటమి ప్రభుత్వం యువగళం పాదయాత్రలో మా సేవలను గుర్తిస్తామని హామీ ఇచ్చింది. అయితే అధికారంలోకి వచ్చి 19 నెలలైనా మా గురించి పట్టించుకోలేదు. అందుకే పోరుబాట పట్టాం' అంటూ తొలగించబడిన 607 మంది ఉద్యోగులం ఉద్యమబాట పట్టాం. సోమవారం నుంచి పునర్జీవన సైకిల్ యాత్ర చేపట్టాం. ఈనెల 16-19 తేదీల్లో విజయవాడలో రిలేదీక్షలు చేయనున్నాం.

రూ.4వేల జీతంతో ప్రారంభించారు

2003లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మీసేవ ఉద్యోగులకు ఇఎస్‌ఐ, ఇపిఎఫ్ పట్టుకుని 3500-4000 జీతం పట్టుకుని మమ్మల్ని నియమించారు. అప్పట్లో సిఎమ్మెస్ కంపెనీ జీతాలు ఇచ్చేది. 2005లో శ్రీవెన్ కంపెనీ 6వేల జీతం ఇచ్చింది. తర్వాత 2011లో కిరణ్‌కుమార్‌రెడ్డి సిఎంగా ఉన్న సమయంలో 9500 జీతంపెంచుతూ నిర్ణయించారు. రోజుకు రెండు గంటల పాటు ఎనిమిది గంటలు పనిచేసేవాళ్లం. సచివాలయ వ్యవస్థ వచ్చిన తర్వాత చాలా మందికి కుల, నివాస, జనన మరణ సర్టిఫికెట్లు తీసుకోవాలంటే నెలల తరబడి ఎదురు చూడాల్సి వచ్చేది. వైసిపి హయాంలో అప్పటి ఐటి మంత్రిగా ఉన్న మేకపాటి గౌతమ్‌రెడ్డి మీ సేవ ఉద్యోగులను తీసుకోడానికి ప్రయత్నాలు చేశారు. అయితే అకాల మరణంతో వాయిదా పడింది.

ఉద్యోగ భద్రత కల్పించండి : రామకృష్ణారెడ్డి, ఎపి ఈ(మీ)సేవ కాంట్రాక్టుఎంప్లాయీస్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి

మీ సేవ ఉద్యోగులను ఆదుకుంటామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని యువగళం పాదయాత్రలో నారా లోకేష్ ఇచ్చిన హామీని అమలు చేయాలి. మొత్తం 607మంది మీసేవ ఉద్యోగులు ఉపాధి లేకుండా రోడ్డున పడ్డారు. 19 నెలలుగా కూటమి ప్రభుత్వానికి విన్నవిస్తూనే ఉన్నాం. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ స్పందించలేదు. గతంలో మేము చేసిన సేవలను గుర్తించి ప్రభుత్వ విభాగాల్లో ఉద్యోగ అవకాశం కల్పించాలి.

తక్షణమే విధుల్లోకి తీసుకోవాలి

కందారపు మురళి, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు

మీసేవ ఉద్యోగులను కూటమి ప్రభుత్వం తక్షణమే విధుల్లోకి తీసుకోవాలి. వారి కుటుంబాలను ఆదుకోవాల్సిన అవసరం ఉంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొస్తామని నిరుద్యోగ సమస్య పరిష్కరిస్తామని పదేపదే చెబుతున్నప్పటికీ బాగానే ఉందని, అయితే మీ సేవ ఉద్యోగులు రాష్ట్రవ్యాప్తంగా 607 మందిని గత ప్రభుత్వంలో తొలగించారన్నారురు. కూటమి ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో వారికి ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలి. వారు చేసే పోరాటాలకు సిఐటియు సంపూర్ణ మద్దతు ఉంటుంది.

పార్టీలకతీతంగా గోకులం షెడ్లు

యూరియా కొరత లేదు

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

జెడ్‌పి సమావేశంలో కలెక్టర్



జడ్‌పి సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

ప్రజాశక్తి - చిత్తూరు అర్బన్

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వివిధ సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికీ అందజేయడానికి ప్రజాప్రతినిధుల సహకారం తీసుకొని జిల్లాను అన్ని రంగాలలో ముందు వరుసలో ఉండే విధంగా కృషి చేస్తున్నామని కలెక్టర్ సుమిత్ కుమార్ అన్నారు. పార్టీలకు అతీతంగా గోకులం షెడ్లు నిర్మిస్తామని, యూరియా కొరత లేదని చెప్పారు. శనివారం స్థానిక జెడ్పి కార్యాలయంలోని సమావేశం మందిరంలో జిల్లా స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం, చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జడ్‌పి చైర్మన్ శ్రీనివాసులు, తిరుపతి డిఆర్‌ఓ, నరసింహులు, జడ్పీ సీఈవో రవి కుమార్ నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ అన్నమయ్య, తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో అర్హత కలిగిన పాడి రైతులకు గోకుల షెడ్లు నిర్మాణం పార్టీలకు అతీతంగా పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. కుప్పం నియోజకవర్గంలో పలు అభివ ద్ధి పనులకు నిధులు మంజూరు చేశామని, సంబంధిత పి ఆర్ ఇంజనీర్లు, ఆర్ అండ్ బి ఇంజనీర్, హౌసింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో తిరిగి పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులో భాగంగా పల్లె పండుగ సందర్భంగా పాడి పరిశ్రమ సంబంధించిన రైతులకు పశువుల గోకుల షెడ్‌ల నిర్మాణం పనులు 2342 పనులు మంజూరు చేయడం జరిగిందని, 620 నిర్మాణం పనులు పూర్తి చేయడం జరిగిందని వివిధ దశలో 1182 నిర్మాణం పనులు జరుగుతున్నాయని వివరించారు. అర్హత కలిగిన పాడి రైతుకు మీ మండలాలలో ఎవరైనా ఉంటే దరఖాస్తులు సమర్పించుకోవచ్చునని పేర్కొన్నారు. ఉద్యానశాఖ ద్వారా పంటల సాగు విస్తీర్ణం పెంచడానికి 40శాతం రాయితీ అందజేస్తున్నామన్నారు. కొత్త పింఛన్లు ప్రభుత్వ అనుమతితో ఇస్తామన్నారు. ఇల్లులేని నిరుపేదలందరికీ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. అందులో భాగంగా చిత్తూరు జిల్లాలో 72,763 ఇళ్లను మంజూరు చేశామని, వీటి విలువ 1349.88 కోట్లు మంజూరు చేశారని, ఇప్పటివరకు 53,382 ఇల్లు పూర్తయ్యిందని, 69,376 ఇల్లు వివిధ దశలో నిర్మాణం జరుగుతుందన్నారు. ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ జిల్లాలోని ప్రజలందరూ స్క్రబ్ టైఫస్ వ్యాధి నియంత్రణ పై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎ క ్ ు ్ క వ జ్వరం, తీవ్ర తలనొప్పి, శరీర బలహీనత, వాంతులు, వంటి లక్షణాలతో పాటు కీటకం కుట్టిన చోట నల్లటి మచ్చ కనిపించవచ్చన్నారు. దీనిపై విస్త తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సభ ద ష్టికి తీసుకువచ్చారు. జడ్పీ సీఈఓ మాట్లాడుతూ నగిరి, కార్వేటినగరం, పాలసముద్రం, జీడి నెల్లూరు అభివ ద్ధి పనులకు నిధులు పుష్కలంగా ఉన్నాయని, సుమారు మండలంలో ఒక కోటి రూపాయలు నిధులు ఉన్నాయని వాటిని అభివ ద్ధి పనులకు త్వరలో క్షేత్రస్థాయిలో తన పర్యటనలో పనులకు ఆమోదం తెలిపామన్నారు. దాదాపు 255 మంది సభ్యులు హాజరయ్యారు.

హాజరైన ప్రజాప్రతినిధులు

22న మామిడి రైతుల చలో కలెక్టరేట్

ప్రజాశక్తి - చిత్తూరు (యాదమరి) :మామిడి రైతులకు కూటమి ప్రభుత్వం అందిస్తామని చెప్పిన మద్దతు ధరను గుజ్జు పరిశ్రమలు ఇవ్వకపోవడాన్ని నిరసిస్తూ ఈనెల 22న చలో కలెక్టరేట్‌కు రైతుసంఘాలు పిలుపునిచ్చాయి. చిత్తూరు ఎస్‌టియు కార్యాలయంలో మామిడి రైతుల సమావేశానికి ఉమ్మడి జిల్లా నుంచి హాజరయ్యారు. నాయకులు మునీశ్వర్‌రెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. రైతుసంఘం ప్రధాన కార్యదర్శి బంగారు మురళి మాట్లాడుతూ మామిడి రైతులకు బకాయి పడిన రూ.8ని గుజ్జు పరిశ్రమలు వెంటనే ఇవ్వాలని, ఆరు నెలలుగా ఇవ్వకపోవడం వల్ల ఆలస్య రుసుం సైతం చెల్లించాలన్నారు. బకాయి రాకపోవడంతో ఇతర పంటలకు పెట్టుబడులు పెట్టుకోలేని పరిస్థితి ఉందన్నారు. రైతులకు ఇవ్వాల్సిన బకాయిల కోసం ఈనెల 22న సోమవారం చిత్తూరు కలెక్టర్ కార్యాలయానికి రావాలన్నారు. ఈ కార్యక్రమంలోనే గత బకాయిలు, రానున్న సీజన్‌లో మామిడిని ఎలా అమ్ముకోవాలనే అంశంపై సమగ్రంగా చర్చించుకుందామన్నారు. అనంతరం కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కె.సురేంద్రన్, మునిరత్నంనాయుడు, ఉమాపతి నాయుడు, మోహన్‌రెడ్డి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

నగరిని తిరుపతి జిల్లాలో కలపాలి

అఖిలపక్ష సమావేశంలో నాయకుల డిమాండు

ప్రజాశక్తి -విజయపురం (నగరి) : నగరి, నింద్ర, విజయపురం మండలాలను తిరుపతి జిల్లాలో కలిపేందుకు అందరం కలిసి సాయశక్తులా పోరా డు దామని అఖిలపక్ష నాయకులు ఎకగ్రీవంగా తీర్మానించారు. శనివారం స్థానిక పీసీఎన్ ఉన్నత పాఠశాలలో జిల్లా మార్పు విషయంగా అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన అఖిలపక్ష నేతలు మాట్లా డుతూ నగరి, నింద్ర, విజయపురం మండలాలను తిరుపతి జిల్లాలో కలుపుతామని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల ముందు నగరిలో నిర్వహించిన బహిరంగ సభలో ప్రకటించారన్నారు. ఆ తర్వాత మంత్రుల సబ్ కమిటీ కూడా నగరిని నియోజకవర్గాన్ని పూర్తిగా తిరుపతి జిల్లా కలుపుతున్నట్లు పెద్ద ఎత్తున ప్రచారం చేశారన్నారు. కానీ ఇటీవల ప్రకటించిన జిల్లా విభజనలో మూడు మండలాల ఊసే లేదన్నారు. దీంతో మూడు మండలాల ప్రజలు ఆవేదన చెందారన్నారు. మూడు మండలాల వారికి విద్యా, వైద్య, ఆరోగ్యపరంగా రవాణ సౌకర్యం పరంగా సౌకర్యంగా ఉండేది తిరుపతి జిల్లా మాత్రమే అన్నారు. తిరుపతి జిల్లాలో కలిపేంతవరకు చేపట్టవలసిన భవిష్యత్తు కార్యక్రమాలపై సుదీర్ఘ చర్చలు జరిపి ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ మేరకు సోమవారం ఓం శక్తి గుడి నుంచి ర్యాలీగా ఆర్డీవో కార్యాలయానికి వెళ్లి వినతిపత్రం ఇవ్వాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో అఖిల పక్ష నాయకులు కోదండయ్య, బాబు, మదన కుమార్, నిజాం, వేలన్, సోము, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

అంబేద్కర్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి: కలెక్టర్

చిత్తూరు అర్బన్: భారతదేశ సామాజిక రాజకీయ ఆర్థిక సాంస్కృతిక పరిస్థితులను సరి సమానం చేసిన మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. స్థానిక దర్గా కూడలిలో అంబేద్కర్ విగ్రహానికి 69వ వర్ధంతి సందర్భంగా కలెక్టర్ ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, నగర మేయర్ ఆముద, చుడా చైర్మన్ కటారి హేమలత, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ యుగంధర్, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో అంబేద్కర్ పొందుపరిచిన హక్కులను అందరూ పొందుతున్నారు. జిల్లాలో ఎస్‌సి గ్రామాలను అభివృద్ధి చేయడానికి సుమారు 13 కోట్ల రూపాయల జెడ్పీ నిధులతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నామని పేర్కొ న్నారు వెనకబడి కులాలను అభివృద్ధి చేయడానికి అంబేద్కర్ ప్రత్యేక కృషి చేశారని పేర్కొన్నారు, అంగన్వాడి, సోలార్ విద్యుత్తు, తాగునీటి పైపుల నిర్మాణాలు, ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం పనులు, చేతి బోర్లు మరమ్మతు పనులు, శ్మశాన వాటిక అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

12న అంగన్‌వాడీల ధర్నాను జయప్రదం చేయండి

పీడీకి కార్మిక సంఘాల నాయకుల వినతి

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్ : అంగన్‌వాడీలకు గతంలో ఇచ్చిన హామీలు ప్రకారం కనీస వేతనాలు అమలు చేయాలని 12న కలెక్టరేట్ వద్ద నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయా లని సిఐటియు, ఏఐటియుసి, ఐఎఫ్‌టియు అంగన్‌వాడీ అనుబంధ సంఘాలు పిలుపు నిచ్చాయి. ఈ సందర్భంగా శనివారం ఐసిడిఎస్ పీడీకి వినతిపత్రం అందించారు. ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు గౌరవాధ్యక్షుడు వాడ గంగరాజు, యూనియన్ నాయకురాలు సుభాషిని, ఏఐటీయూసీ జిల్లా గౌరవాధ్యక్షులు నాగరాజు, యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ప్రేమలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీలపై చిన్న చూపు చూస్తోందని విమర్శించారు. అన్ని ప్రభుత్వ పథకాలు అమలు చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్న అంగన్‌వాడీలపై నిర్లక్ష్యం తగదన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అన్ని రకాల సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి ఆలస్యంగా మినీ వర్కర్‌ని మెయిన్ వర్కర్లుగా చేశారన్నారు. ఇంకా 1800 మంది అలాగే నిలిచిపోయారని వారిని కూడా మార్చాలన్నారు. రకరకాల పని భారం పేరుతో అంగన్‌వాడీలను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. పనిభారం తగ్గించాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండు చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా ఐసిడిఎస్‌ను బలోపేతం చేయడానికి అధిక నిధులు కేటాయించి అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేయాలని కోరారు. ప్రీస్కూలును బలోపేతం చేయకుండా ఎన్ని రకాల ప్రయోగాలు చేసినా అది వృథా అవుతుందన్నారు. ప్రీ స్కూళ్లను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయ వేధింపులు మానుకోవాలని అక్కడక్కడ కొంతమంది అధికారులు అంగన్‌వాడీలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాటిని మానుకోవాలన్నారు. సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 12న రాష్ట్ర వ్యాప్తంగా జరిగే ధర్నాలో భాగంగా జిల్లాలో కూడా అంగన్‌వాడీలు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో నాయకులు పాల్గొన్నారు.

ఐసిడిఎస్ పీడీకి వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

హోంగార్డు సేవలు ప్రశంసనీయం : ఎస్‌పీ

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: హోంగార్డుల సేవలు ప్రశంసనీయమని ఎస్‌పి తుషార్ డూడి అన్నారు. 63వ హోం గార్డుల ఆవిర్భవ దినో త్సవాన్ని చిత్తూరు జిల్లా ఆర్డ్మ్ రిజర్వ్ పెరేడ్ గ్రౌండ్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్‌పి తుషా ర్ డూడి, ముఖ్య అతిథిగా హాజరై గౌరవ వందనం స్వీకరించారు. కవాతు ప్రదర్శనను వీక్షించిన ఎస్‌పి హోంగార్డ్స్‌ను ప్రశంసించారు. ఎస్‌పి మాట్లాడుతూ ఈ హోంగార్డ్ వ్యవస్థ స్వచ్ఛంద సేవ దృక్పథంతో ఏర్పడిందని కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగం అని, హోంగార్డ్స్ ప్రజలకి పోలీసులకి వారధులుగా పని చేయాలన్నారు. శాంతి భద్రతలు కాపాడటంలో, రాత్రి గస్తీ సమయంలో ఆపరేటర్లుగా ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. కొన్ని సందర్భాలలో పోలీసుల కంటే హోంగార్డ్స్ పని తీరు ఎంతో ప్రశంసించనీయమన్నారు. ఎవరికైనా ఏదైనా ఉద్యోగ పరమైన సమస్యలు ఉంటే నేరుగా కలవ వచ్చని తెలిపారు. అనంతరం విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 13 మంది హోంగార్డ్‌లకు ఉత్కృష్ట, అతి ఉత్కృష్ట సేవా పతకాలు అందించారు.

అవార్డులు ఇస్తున్న ఎస్‌పి తుషార్ డూడి

క్లైమాక్స్‌కు 'నాన్న డైరీ' సినిమా

ప్రజాశక్తి -సోమల:(సదుం): మండల పరిధిలోని తాటి గుంటపాలెం గ్రామంలో నెల రోజులుగా నిర్వహి స్తున్న నాన్న డైరీ సినిమా క్లైమాక్స్ చేరు కుంది. క్లైమాక్స్‌కు సం బంధించి పలు దృశ్యాలను మూడు రోజు లుగా గ్రామ పరిసరాల్లో చిత్రీ కరిస్తున్నారు. దీని అనంతరం మూడు రోజుల్లో సినిమా నిర్మాణం పూర్తవుతుందని డైరెక్టర్ సురేష్, నిర్మాత కోటి పాలకుంట తెలిపారు. ఈ చిత్రంలో పీలేరు మండలానికి చెందిన నటులు ఖాదర్ బాషా, చాను , సన, బాబ్జాన్, రాధాకృష్ణ, జాఫర్, ప్రశాంతి, ఆరాధ్య, నీలిమ, రామకృష్ణ, హర్షద్, గోపి, వాసు, ఎంఎస్ నాయుడు, సదుం మండలానికి చెందిన రచయిత, కళాకారుడు కటారి రామయ్య నటిస్తున్నారు.

దేశ భక్తి, సంస్కృతి, సంప్రదాయాలు అలవరచుకోవాలి

బాలోత్సవంలో ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి

ప్రజాశక్తి -పలమనేరు: తమ చిన్నతనం నుంచే విద్యార్థులు దేశభక్తిని అలవర్చుకోవాలని పలమనేరు ఎమ్మెల్యే అమర నాథరెడ్డి పేర్కొన్నారు. పలమనేరు పట్టణంలోని ఓఎల్‌ఎల్ హై స్కూలులో పలమనేరు బాలోత్సవ కమిటీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన బాలోత్సవ పండుగ వేడుకలకు ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు మన సంస్కృతి సాంప్రదాయా లను గౌరవించడమే కాకుండా దేశభక్తిని కలిగి ఉండాలన్నారు. మంచి క్రమ శిక్షణ, నడవడికతో ఉత్తమ పౌరులుగా అందరూ రాణించాలని కోరారు. అందుకు ఉపాధ్యాయులు విద్యార్థులను తీర్చి దిద్దాలని సూచించారు. బాలోత్సవంలో నియోజకవర్గ వ్యాప్తంగా మూడు వేల మందికి పైగా చిన్నారులు హాజరై వివిధ పోటీలలో పాల్గొని ప్రతిభ చూపారు. దీంతో విద్యార్థులను ప్రోత్సహిస్తున్న బాలోత్సవ కమిటీని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. విజేతలైన చిన్నారులకు ఆయన బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్వీ రమణారెడ్డి, బాలాజీ కో ఆపరేటివ్ సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్‌వి బాలాజీ, ఎంఈఓలు బాలసుందరం, వేణుగోపాల్ రెడ్డి, టిడిపి నాయకులు సుబ్రహ్మణ్యం గౌడు, కుట్టి,గిరిబాబు, ఖాజా పీర్, నాగరాజు, కృష్ణమూర్తి గౌడు, బిఆర్‌సి కుమార్, నదిం, శ్రీనివాసులు, మంజునాథ్, మురళీ, సుధాకర్, వీరప్ప, భాస్కర్ లతో పాటు బాలోత్సవ కమిటీ సభ్యులు తులసీనాథం నాయుడు, యుగంధర్, గిరిధర్ మూర్తి, బాలాజీ, మల్లి చేట్ల దేవేంద్ర పాల్గొన్నారు.

పలమనేరు బాలోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే అమరనాథరెడ్డి

ప్రజా సమస్యలపై చర్చేది?

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: జిల్లాలో ప్రభుత్వం ద్వారా చేపట్టే అభివృద్ధి సంక్షేమ పథకాలపై చర్చించి తీర్మానాలు చేసే జిల్లా పరిషత్తు సర్వసభ్య సమావేశాల్లో ప్రజా సమస్యలు చర్చకు రావడం లేదనే విమర్శలు ఉన్నాయి. ప్రతి మూడు నెలలకోసారి జిల్లా పరిషత్ స్టాండింగ్ కమిటీ సమావేశాలు సర్వసభ్య సమావేశాలు నిర్వహించి ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలు తీరుతో పాటు అభివృద్ధి కోసం ఖర్చు పెడుతున్న నిధులపై ప్రజాప్రతినిధుల సమక్షంలో చర్చించి నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది.

ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని 65 మండలాల జిల్లా పరిషత్ చిత్తూరు జిల్లా కేంద్రమైన చిత్తూరులో నామమాత్రంగా జరుగుతున్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి. జిల్లా పరిషత్ బల బలాలు చూసుకుంటే 65 జెడ్పిటిసి స్థానాల్లో ప్రస్తుత ప్రతిపక్ష వైకాపా అభ్యర్థులే... ఇందులో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పార్టీ కండువాలు మార్చుకున్న జడ్పిటిసిలు ఉన్నారు. 65 ఎంపీపీ స్థానాల్లో ఆరు ఎంపీ స్థానాలు మినహా మిగిలినవన్నీ ప్రతిపక్ష వైసీపీ ఎంపీపీలే ఉన్నారు. ముగ్గురు ఎంపీల్లో ఇద్దరు వైకాపా ఒకరు తెలుగుదేశం అభ్యర్థి ఉన్నారు. ఎమ్మెల్యేల విషయానికొస్తే 14 ఎమ్మెల్యే స్థానాల్లో రెండు మినహా మిగిలినవన్నీ తెలుగుదేశం ఎమ్మెల్యేలే ఉన్నారు ఇందులో ఒకరు సత్యవేడు ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ నుండి విజయం సాధించి సస్పెండ్ అయ్యారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏడాదిన్నరకు పైగా జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశాలకు వైకాపా ఎమ్మెల్యేలు, జడ్పీటీసీలు, ఎంపీపీలు ,పూర్తిస్థాయిలో హాజరు కావడం లేదు. జిల్లా పరిషత్ స్టాండింగ్ కమిటీ, సర్వసభ్య సమావేశాలు మొక్కుబడిగా సాగుతున్నాయి. అజెండాలపై చర్చ అంతంత మాత్రమే. అధికారులు ఇచ్చే రిపోర్టులు చదివేందుకే ప్రాధాన్యత ఇస్తున్నారు తప్ప ప్రజా సమస్యలపై చర్చ సాగడం లేదని ప్రతిపక్ష పార్టీ ప్రజాప్రతినిధులు ఆపోతున్నారు.

కూటమి ప్రభుత్వంలో ప్రతిపక్ష స్థానిక సర్పంచులు ఎంపీటీసీలు ఎంపీపీలు జడ్పీటీసీలకు స్థానికంగా నిర్వహిస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు అభివృద్ధి పథకాల్లో ప్రాధాన్యత ఇవ్వడం లేదనే బహిరంగంగా విమర్శిస్తున్నారు. మండల స్థాయి అధికారుల సైతం ప్రతిపక్ష ప్రజాప్రతినిధులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే ప్రభుత్వ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని విమర్శిస్తున్నారు. స్థానికంగా నిర్వహించే కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులకు ఆహ్వానం అందించి సంక్షేమ అభివృద్ధి పథకాలపై సమగ్రంగా చర్చించే అర్హులకు అందేలా చూడాలని కోరుతున్నారు.

ఘనంగా వికలాంగుల దినోత్సవం

మాట్లాడుతున్న అతిథులు

ప్రజాశక్తి -గుడిపల్లి: ద్రావిడ విశ్వవిద్యాలయంలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి కిరణ్ కుమార్ హాజరయ్యారు. డీన్ ప్రొఫెసర్ కె శ్రీదేవి, యుజి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయవర్ధిని, ఫిలాసఫీ నుండి వచ్చిన ప్రొఫెసర్ చిదంబరం ఈ కార్యక్రమంలో ప్రసంగించారు. వికలాంగుల సంక్షేమం కోసం రాష్ట్రం అమలు పథకాలు ముఖ్యమంత్రి చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. ప్రొఫెసర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ సుప్రీంకోర్టులో వాదించిన మొదటి మహిళా న్యాయవాదికి అభినందనలు తెలిపారు. వికలాంగుల జీవితాలు ప్రతిరోజు మెరుగు పడుతు న్నాయన్నారు. వికలాంగులకు అమలు అవుతున్న పథకాలను డాక్టర్ ఎ చిదంబరం ప్రశంసించారు. విశ్వవిద్యాలయం అందరికీ అందుబాటులో ఉండే ప్రదేశంగా ఉండాలని, ఈ విషయంలో ద్రవిడ విశ్వవిద్యాలయం మరింత ఆదర్శప్రాయమైన చర్యలను అమలు చేయాలని ఆయన సూచించారు. కుప్పంలో వికలాంగుల జీవితాలను ఎలా మెరుగు పరచవచ్చో తన పరిశోధన గురించి ప్రొఫెసర్ విజయవర్ధిని వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి పద్మనాభన్ (నోడల్ ఆఫీసర్), తమిళ విభాగానికి చెందిన ప్రొఫెసర్ టి విష్ణుకుమార్ , డాక్టర్ పిఎస్ గణేశమూర్తి, వివిధ స్కూల్ డీన్స్ అండ్ హెడ్స్ పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

కార్వేటినగరం : ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకుని కార్వేటినగరం మండలంలోని భవిత కేంద్రంలో శనివారం మండల విద్యాశాఖ అధికారుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎంఈవోలు విజయ కుమార్, మహేశ్ కుమార్ మాట్లాడుతూ వికలాంగుల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఆత్మ విశ్వాసంతో ముందుకు వెళ్లాలన్నారు. భవిత కేంద్రంలో విద్యార్థులు ప్రతిరోజు హాజరవుతూ సహిత ఉపాధ్యాయుల ద్వారా నూతన విద్యా పరమైన అంశాలను నేర్చుకోవాలని తెలిపారు. అనంతరం ఎంఈవోల ద్వారా విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డైట్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ దామోదరం, ప్రభుత్వ ఉన్నత పాఠశాల జి కోటేశ్వరరావు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల చంగల్ రాజు, ఉర్దూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. జేబీన సుల్తానా, సహిత ఉపాధ్యాయులు ఎస్. సింధుజ,జి. రేఖా, సిఆర్‌పిలు కె గణేష్, ఎ. కార్తవరాయన్,ఎస్. మీనా, కె మీనాక్షి , ఎంఆర్‌సి సిబ్బంది, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పంచాయతీ విభజనపై గ్రామసభ

గ్రామ సభలో పాల్గొన్న అధికారులు, ప్రజలు

ప్రజాశక్తి -వెదురుకుప్పం: మండలంలోని బొమ్మయ్యపల్లి గ్రామ పంచాయతీ విభజనపై శనివారం గ్రామసభ నిర్వహించారు. కార్యదర్శి రాము విలేకరులతో మాట్లాడుతూ బొమ్మయ్యపల్లె గ్రామ పంచాయతీ అభివృద్ధి, ప్రజలకు మెరుగైన పరిపాలన, పారదర్శకత, సేవల వేగవంతమైన అందుబాటు లక్ష్యంగా గ్రామస్తుల సమక్షంలో చర్చించామని తెలిపారు. గ్రామస్థులు విభజనపై తమ అభిప్రాయాలు వ్యక్త పరిచారు. ఈ నిర్ణయాన్ని ఆమోదిస్తూ సంపూర్ణ మద్దతు తెలిపారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఈ సమస్యపై గ్రామసభలో తీర్మానించారు. గ్రామస్థుల అభివృద్ధి, సంక్షేమం దృష్టితో ఈ నిర్ణయం అవసరమని గ్రామ సభలో పాల్గొన్న అందరూ భావించారు. నిర్ణీత విధానాలు, పంచాయతీ రాజ్ చట్టం నిబంధనల ప్రకారం తదుపరి దశలకు ప్రతిపాదనలు పంపించడంపై కూడా ఒక నిర్ణయం తీసుకున్నారన్నారు. ఈ గ్రామసభలో గ్రామస్తులు పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణ ముఖ్యం

ప్రజాశక్తి- రామకుప్పం: పాడి రైతులు ఆవులకు నులిపురుగుల నివారణ సంరక్షణ చేయాలని శనివారం సంగం డెయిరీ జోనల్ మేనేజర్ అమ్మినేని రవి తెలిపారు. మండలంలోని నక్క బాలేపల్లి గ్రామంలో సంగం డెయిరీ ఆధ్వర్యంలో అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా నులి పురుగుల నిర్మూలన వల్ల ఆవు ఆరోగ్య పరిస్థితి, పాల నాణ్యత, ఉత్పత్తి పెరుగుతుందని వివరించారు. అనంతరం నులి పురుగుల మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ అనిల్ కుమార్, వైద్యులు ప్రభాకర్, సూపరువైజర్ సురేష్, మురళీ, అనంతప్ప, రమేష్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, శంకరప్ప పాడి రైతులు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి -బంగారుపాళ్యం: మండల సర్వ సమావేశం ఆదివారం నిర్వహిస్తామని ఎంపీడీవో మహేష్ తెలిపారు. ఆదివారం ఉదయం 10 గంటలకు మండల కార్యాలయంలో ఎంపీటీసీలు, సర్పంచులు, జడ్పిటిసి, మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు సమావేశానికి హాజరుకావాలని తెలిపారు. ఈ సమావేశం మండల అభివృద్ధికి పనిచేస్తుందని గతంతో మండల సర్వ సమావేశంలో తెలిపిన విషయాలతో పూర్తి సమాచారంతో సమావేశానికి రావాలన్నారు.

దేశ భవిష్యత్తు పిల్లలదే

- రాష్ట్ర ఎస్‌సి కార్పొరేషన్ చైర్మన్

ప్రజాశక్తి -కార్వేటినగరం: మన దేశ భవిష్యత్తు మీ పిల్లలదే అని రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ పొన్న యుగంధర్ అన్నారు. శనివారం డీఎంపురం ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. పాఠశాల హెచ్‌ఎం నాధముని రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రేపటి తరం మీ పిల్లలదే అని ప్రతి తల్లిదండ్రి గర్వంగా ఉండాలన్నారు.తరగతి గదిలో దేశ భవిష్యత్తును తీర్చి దిద్దుతున్న ఉపాధ్యాయులను తల్లిదండ్రులు గౌరవించి పాఠశాల అభివృద్ధికి తల్లిదండ్రులు చేయూత నివ్వాలన్నారు.కార్యక్రమం లో ఎంపీడీఓ చంద్ర మౌళి,గ్రామ కార్యదర్శులు గోపి, అబ్జర్వర్స్ దినేష్, గ్రామస్థులు సుధాకర్, ఏలుమలై, కమిటీ చైర్మన్ త్యాగ రాజు, వైస్ చైర్మన్ సంధ్య చంద్రశేఖర్ ఉపాధ్యాయులు సరస్వతి, మాలతి, సుమతి, కలై వాణి, బొజ్జా రాము, రవి, కిషోర్ కుమార్, రాములు, రంజిత్ కుమార్ పాల్గొన్నారు.

సామాజిక సేవ విద్యార్థి దశలోనే అలవడాలి

ప్రజాశక్తి -విజయపురం (నగరి) : సామాజిక సేవ విద్యార్థి దశలోనే అలవడాలని పీసీఎన్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటాచలపతి అన్నారు. శనివారం ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ ముగింపును పురస్కరించుకొని కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఉత్తమ వలంటీర్లకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో వినాయకపురం జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల హెచ్ఎం ప్రశన్నకుమారి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఇళంగోవన్, అధ్యాపకులు బాలాజీ, కళాశాల కమిటీ చైర్మన్, వైస్‌చైర్మన్‌లు పాల్గొన్నారు.

అక్రమ కేసులతో అణచివేత ధోరణి: వైసిపి

ప్రజాశక్తి -కార్వేటినగరం: కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపుతున్న వైసిపి నేతలపై ఉద్దేశ్యపూర్వకంగానే అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నట్లు గంగాధరనెల్లూరు నియోజకవర్గ సమన్వయకర్త కె కృపాలక్ష్మి అన్నారు. శనివారం కార్వేటినగరంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రశ్నిస్తున్న ప్రతిపక్షం గొంతునొక్కి ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తున్నట్లు పేర్కొన్నారు. ఈక్రమంలోనే లేని అవినీతి, అక్రమాలను తమ పార్టీ నేతలకు అంటగట్టి ఏదో రకంగా జైలు పాలు చేయాలన్న కుట్రలు చేస్తున్నట్లు విమర్శించారు. రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డిని లిక్కర్‌కేసులో అనవసరంగా ఇరికించి శునకానందం పొందినట్లు చెప్పారు. పెద్ది రెడ్డి కుటుంబానికి ప్రజల్లో ఉన్న విశ్వాసాన్ని చూసి ఓర్వ లేక ఏదోరకంగా అభాసుపాలు చేయాలన్న కక్షతో నిత్యం ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. వీటన్నిటికీ ఏదో ఒకరోజు సమాధానం చెప్పాల్సి వస్తోందన్నారు.



అంబేద్కర్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి

ప్రజాశక్తి - రొంపిచర్ల : పులిచెర్ల మండలం మండల పరిషత్ కార్యాలయంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతిని ఎంపీడీవో రాజశేఖర్ బాబు, తహశీల్దారు జయసింహ నిర్వహించారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేసినప్పుడే ఆయనకు నిజమైన నివాళులు అర్పించిన వారమవుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

గుడిపల్లి: ద్రావిడ విశ్వవిద్యాలయంలో ఎస్‌సి, ఎస్‌టి సెల్ ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయ కులసచివులు ఆచార్య వి కిరణ్ కుమార్, అధ్యాపకులు కలిసి అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్ విజయవర్ధిని, హిస్టరీ విభాగ అధిపతి ఆచార్య ఎన్ కనకరత్నం, ఎస్‌సి, ఎస్‌టి సెల్ కో ఆర్డినేటర్ డాక్టర్ జి సైలమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

గంగాధర నెల్లూరు: గంగాధర నెల్లూరులో అంబేద్కర్ వర్ధంతిని టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పెనుమూరు మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణనాయుడు, టిడిపి మండల అధ్యక్షుడు స్వామి దాస్, జిల్లా యాదవ సాధికార సమితి అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్, యువ నాయకుడు హరీష్ యాదవ్, సింగిల్ విండో ఛైర్మన్ మోహన్ నాయుడు, టిడిపి నాయకులు బాబునాయుడు, ఆర్ముగం, పలువురు టిడిపి నేతలు పాల్గొన్నారు.

వెదురుకుప్పం: జీడీ నెల్లూరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టరు వివిఎంథామస్ ఆదేశాల మేరకు వెదురుకుప్పం మండల కేంద్రంలో టిడిపి మండల అధ్యక్షుడు మోహన్ మురళి ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శనివారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో లోకనాథరెడ్డి,శ్రీనాథ్ రెడ్డి, చంగల రాయిరెడ్డి, చంద్రబాబు రెడ్డి, రాజారెడ్డి, రాజశేఖర్ వర్మ, వెంకటాద్రి నాయుడు, దామోదర్ రెడ్డి, కృష్ణారెడ్డి, శ్రీరాములు నాయుడు పాల్గొన్నారు.

చిత్తూరు అర్బన్ : అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, చిత్తూరు దర్గా సర్కిల్ లోని అంబేద్కర్ విగ్రహానికి స్థానిక ప్రజా ప్రతినిధులు, దళిత సంఘాల నాయకులతో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ అముద , చుడా చైర్మన్ కటారి హేమలత, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బంగారుపాళ్యం: మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి నివాళుఎమ్మెల్యే మురళీమోహన్ నివాళులు అర్పించారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు జయప్రకాష్ నాయుడు, మండల టిడిపి అధ్యక్షులు ధరణి ప్రసాద్ పాల్గొన్నారు.

పలమనేరు: అంబేద్కర్ వర్ధంతిని పలమనేరులో టిడిపి నాయకులు శనివారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిసిఎఫ్ రాష్ట్ర నాయకుడు అద్దంకి రమణ మూర్తి, చిత్తూరు జిల్లా అధ్యక్షుడు పూలే గోవిందస్వామి, చిత్తూరు జిల్లా సెక్రటరీ డి త్యాగరాజులు , రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ సుబ్రహ్మణ్యం గౌడు, బాలాజీ కో ఆపరేటివ్ సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్ వి బాలాజీ, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజు, నాయకులు బ్రహ్మయ్య, గడదేశి వెంకటరమణ, జిల్లా ప్రధాన కార్యదర్శి దేరంగుల సుబ్రహ్మణ్యం, మోహన్ గౌడ్, రవి రాజు, నాగరాజు, కృష్ణయ్య, వాసు పాల్గొన్నారు.

సిపిఎం ఆధ్వర్యంలో

పలమనేరు: పలమనేరు మండలంలో డాక్టర్ అంబేద్కర్ సర్కిల్‌లో అంబేద్కర్ విగ్రహానికి సిపిఎం నాయకులు నివాళులర్పించారు. సిపిఎం పట్టణ కార్యదర్శి గిరిధర్ గుప్తా మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళతామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణశాఖ కార్యదర్శి రాజా , జయంతి, ధనమ్మ పాల్గొన్నారు.

పెద్దపంజాణి: అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దారు హనుమంతు, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ బాలాజి, బిసి ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గేడిదేసి వెంకటరమణ, మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మాల మహానాడు ఆధ్వర్యంలో తహశీల్దారు హనుమంతు, ప్రజా సంఘాల నాయకులు శనివారం బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఘనంగా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

చిత్తూరు (యాదమరి): చిత్తూరు జిల్లా చిత్తూరు మండలం ఇరువరం వృద్ధాశ్రమంలో శనివారం సమతా సైనిక్ దళ్ రాష్ట్ర అధ్యక్షులు సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు సంతోష్, సమతా సైనికులు రాష్ట్ర జిల్లా నాయకులు ఏసు, బాలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఎస్ఆర్ పురం : మండల కేంద్రమైన ఎస్ఆర్ పురం ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి జనసేన ఉపాధ్యక్షుడు కాంజేరీ చందు ఆధ్వర్యంలో దళిత నాయకుల తో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు నియోజకవర్గ బిజెపి ఇన్‌ఛార్జి రాజేంద్రన్, దళిత నాయకులు ముత్యాలు, కుప్పయ్య, మధు కూటమి నాయకులు పాల్గొన్నారు.

కార్వేటినగరం: అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు వెళ్లామని జీడీనెల్లూరు నియోజకవర్గం వైసిపి సమన్వయ కర్త కళత్తూరు కృపాలక్ష్మి పిలుపు నిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో స్థానిక సర్పంచ్ ధనంజయవర్మ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలకు ముఖ్య అతిథిగా నియోజకవర్గం సమన్వయ కర్త కృపాలక్ష్మి పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెంకటరత్నం, సర్పంచ్ రామయ్య, రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి చంద్రరాజు, వైస్ ఎంపీపీ కార్తీక్ రెడ్డి, కోఆప్షన్‌మెంబర్ షఫి ప్రభాకర్‌రెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు లోకనాథరెడ్డి, పురంధర్, మున్నా, మునికృష్ణ, నందగోపాల్, పాయికుమార్, శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.

సోమల: అంబేద్కర్ వర్ధంతి వేడుకలను మండల కేంద్రమైన సోమల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకులు విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ గౌతమ్ అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

రామకుప్పం: మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి కూటమి నేతలు, వైసిపి నేతలు, దళిత సంఘాలు, ఎంఆర్పిఎస్ నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నేతలు మునిస్వామి, నారాయణ చారి, టిడిపి మండల అధ్యక్ష, మాజీ అధ్యక్షులు వెంకటరమణ, ఆనంద్ రెడ్డి,ఆంజనేయ రెడ్డి, కామరాజు నాయక్, నరసింహులు, సీతాపతి, రామ్మూర్తి, కృష్ణ నాయక్, సలాం సాబ్, విశ్వనాథ్ ,నందా రెడ్డి, రఫీ, రవి రెడ్డి, రఘు,సతీష్,వెంకటాచలం, పెరుమాళ్, టీవీ రవి, సుబ్రీ, బాలు, ఆదిల్, సురేష్, ఏమార్పియస్ వెంకటేష్ అఖిలపక్ష నేతలు పాల్గొన్నారు.

రోడ్ల పనులు నాణ్యతగా చేపట్టాలి: ఎమ్మెల్యే

రోడ్డు విస్తరణ పనులు పరిశీలిస్తున్న అధికారి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్ : నగరంలో రోడ్డు విస్తరణ పనులు ప్రహరీ నిర్మాణాల పనులు వేగంగా, నాణ్యతగా చేపట్టాలని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ అధికారులను, గుత్తే దారులను ఆదేశించారు. శనివారం ఎమ్మెల్యే పలమనేరు రోడ్డులో దర్గా సర్కిల్ వద్ద, కన్నన్ జూనియర్ కళాశాల వద్ద జరుగుతున్న ప్రహరీ నిర్మాణ పనులను పరిశీలించారు. పనుల్లో వేగం పెంచాలని, నాణ్యతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా మట్టి, ఇతర నిర్మాణ వస్తువులను లోపల వైపు వేసుకోవాలన్నారు. అనంతరం రోడ్డు విస్తరణలో భాగంగా చోటుచేసుకుంటున్న ఆక్రమణల తొలగింపు పనులను పరిశీలించారు. దర్గా సర్కిల్ నుండి ఇరువారం వరకు రోడ్డు పనులను పరిశీలించి చేపట్టాల్సిన పనులపై అధికారులకు మార్గ నిర్దేశం చేశారు. కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, చుడా చైర్ పర్సన్ కతారి హేమలత, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, టిడిపి నగర అధ్యక్షుడు నరేష్, నాయకులు లోకేష్ రెడ్డి, వెంకటేష్ యాదవ్, అశోక్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయిలో రాణించాలి: ఎంపీడీఓ

ప్రజాశక్తి -కార్వేటినగరం: డీఎంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 15 మంది రాష్ట్ర స్థాయిలో రాణించి జాతీయ స్థాయికి ఎంపిక కావాలని ఎంపీడీఓ చంద్రమౌళి కోరారు. పాఠశాల హెచ్‌ఎం నాధముని రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ ఒకే పాఠశాల నుండి 15 మంది విద్యార్థులు రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపిక కావడం అభినందనీయమని సంచాలకులు కిషోర్‌కుమార్, హెచ్‌ఎం లను అభినందించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించి ఆరోగ్య క్రీడా భారత్ నిర్మించాలని పిలునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సరస్వతి, మాలతి, కలై వాణి, బొజ్జా రాము, సుమతి, రవి, రాములు, రంజిత్ కుమార్, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ త్యాగరాజు, వైస్ చైర్మన్ సంధ్యారాణి పాల్గొన్నారు.

విద్యార్థుల శిక్షణ పరిశీలన

ప్రజాశక్తి -యాదమరి: పదవ తరగతి విద్యార్థుల పరీక్షల తర్ఫీదు (శిక్షణ) కోసం ప్రభుత్వం, రూపొందించిన వందల రోజులు కార్యక్రమాన్ని స్పెషల్ ఆఫీసర్, యంపిడిఓ పివీరేంద్ర కె గొల్లపల్లె హైస్కూలు ఫ్లస్‌ను సందర్శించి, పదవతరగతి విద్యార్థులకు విలువైన సూచనలు ఇచ్చామని హెచ్‌యం, ప్రిన్సిపాల్ ఎపి లలిత తెలిపారు. హెచ్‌యం లలిత, ఉపాధ్యా యులు జె భాస్కర్ రెడ్డి, కనకాచారి, చిట్టిబాబు, కె భారతి లతో మాట్లాడుతూ విద్యార్థుల కోసం, ప్రత్యేక శ్రద్ధ, తర్ఫీదు, తీసుకొని పిల్లల మంచి భవిష్యత్తు కోసం కృషి చేయాలి సూచించారు. ఆయనతో పాటు కార్యదర్శి సువర్ణ, వెల్ఫేర్ అసిస్టెంట్ కవిత పాల్గొన్నారు.

పెనుమూరు మండల ఎస్‌టియు అధ్యక్షులుగా జానకి రాములు

ప్రజాశక్తి-పెనుమూరు: ఎస్‌టియు పెనుమూరు మండల కార్యవర్గ సమావేశం వ్రలికల్లు ప్రాథమిక పాఠశాలలో శనివారం నిర్వహించారు.

ఈ సందర్భంగా పెనుమూరు మండల శాఖ అధ్యక్షులుగా సి జానకిరాములు, ప్రధాన కార్యదర్శిగా ఎం అమరావతి, ఆర్థికశాఖ కార్యదర్శిగా జె చంద్రన్ ను ఎన్నుకున్నారు. మండల గౌరవ అధ్యక్షులుగా సి.బ్రహ్మానందం ,గౌరవ సలహాదారుగా సి కుమారస్వామి రెడ్డి ,జిల్లా కౌన్సిలర్‌గా ఎం. మణి ని ఎన్నుకున్నారు. జానకి రాముడు మాట్లాడుతూ అందరికీ అందుబాటులో ఉండి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని తెలిపారు.

జనవరిలో కంగుందిలో బౌల్డరింగ్ ఫెస్టివల్

పర్యాటక రంగంలో కంగుందికి ప్రత్యేక స్థానం

నాన్న డెయిరీ సినిమాలో నటీనటులు

పజాశక్తి -కుప్పం: వెయ్యేల చరిత్రకు సాక్ష్యంగా.. ప్రకృతి అందాల నిలువుగా పర్యటకులను విశేషంగా ఆకట్టుకుంటున్న కంగుందిలో తథేకం ఆధ్వర్యంలో జనవరిలో బౌల్డరింగ్ ఫెస్టివల్ నిర్వహించనున్నట్లు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం పేర్కొన్నారు. తథేకం ఆధ్వర్యంలో కంగుందిలో పర్యాటక కేంద్ర అభివృద్ధి పనులను వారు పరిశీలించారు. కుప్పం ప్రాంతాన్ని టూరిజంగా అభివృద్ధి చేసేందుకు సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా కృషి చేస్తున్నారని అందులో భాగంగానే తథేకం ఆధ్వర్యంలో టూరిజం అభివృద్ధి జరుగుతుందన్నారు. నూతన ఆవిష్కరణలను ఎప్పుడు సీఎం చంద్రబాబు ప్రోత్సహిస్తుంటారని అయితే కుప్పం ప్రాంతంలో పైలెట్ ప్రాజెక్టుగా మొదలుపెట్టి రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తారన్నారు. జనవరిలో కంగుంది గ్రామంలో జరిగే బౌల్డరింగ్ ఫెస్టివల్ ఫెస్టివల్‌కు సంబంధించి ఏర్పాటు చేసిన కర్టెన్ రైజర్ కార్యక్రమాన్ని, అడ్వెంచర్ టూరిజాన్ని ప్రోత్సహించే దిశగా జరుగుతున్న పనులను వారు సమీక్షిం చారు. అరుదైన సహస సిద్ధ శిలారూపాలు, సుందరమైన పచ్చని ప్రకృతి పర్వతారోహణకు అనువైన ప్రత్యేక భౌగోళిక కలిగిన కంగుని జాతీయ అంతర్జాతీయ పర్యాటక మ్యాప్ నిల బెట్టడమే లక్ష్యంగా కుప్పం టూరిజనికి సీఎం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఈ ఫెస్టివల్ ద్వారా కనుగుంది టూరిజం లో మరో మైలురాయిని చేరుకుంటుందని ఆకాంక్షించారు. కుప్పం సిరి కలక్షేత్రం ఆధ్వర్యంలో చిన్నారులు నిర్వ హించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశే షం గా ఆకట్టుకున్నాయి. చిన్నారుల ప్రతిభను చూసి ఎమ్మెల్సీ శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉడా చైర్మన్ సురేష్ బాబు, టిటిడి బోర్డు సభ్యుడు శాంతారామ్, ఏపీ ఈడబ్ల్యూఐడీసీ రాజశేఖర్, కడ అడ్వైజర్ కమిటీ సభ్యుడు రాజ్ కుమార్, మున్సిపల్ చైర్మన్ సెల్వరాజ్, మాజీ ఏఎంసీ చైర్మన్ సత్యేంద్ర శేఖర్,సర్పంచ్ ధన శేఖర్, టూరిజంశాఖ అధికారులు రమణ ప్రసాద్, మేజర్ జనరల్ సంజయ్, లైన్స్ క్లబ్ సలహాదారుడు మహేష్, వివిధ కార్పొరేషన్ డైరెక్ట ర్లు, రెస్కో డైరెక్టర్లు, నాలుగు మండలాల అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

నేడు ఉచిత కంటి వైద్యశిబిరం

ప్రజాశక్తి - పలమనేరు: నియోజకవర్గంలోని ప్రజలకు ఆరోగ్య సేవలను అందించే క్రమంలో పలమనేరు రిక్రియేషన్ క్లబ్ అధ్యక్షులు ఎం ప్రభాకర్ చొరవతో, ప్రతి నెల మొదటి ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు. ఈ నెల శిబిరాన్ని పలమనేరు బస్టాండ్ వద్ద వున్న రిక్రియేషన్ క్లబ్ ఆవరణలో ఏర్పాటు చేశారు. చెన్నై శంకర్ నేత్రాలయ ఆసుపత్రి నుండి వచ్చిన డాక్టర్ మురళి బ ృందం ఆధ్వర్యంలో కంటి - పరీక్షలు నిర్వహిస్తార. ఈ శిబిరానికి నియోజక వర్గంలోని వివిధ గ్రామాల నుండి కంటి సమస్యలతో బాధపడుతున్న హాజరై తమ సమస్యలకు పరిష్కారం చేసుకోవచ్చని వైద్యులు వారిని క్షుణ్ణంగా పరిశీలించగా, కంటి ఆపరేషన్ అవసరం వున్న వారిని గుర్తించి. వీరికి చెన్నై శంకర నేత్రాలయ ఆసుపత్రిలో బుధవారం ఉచితంగా ఆపరేషన్‌లు పూర్తి చేశారు. రిక్రియేషన్ క్లబ్ అధ్యక్షులు ఏం ప్రభాకర్ తెలిపిన వివరాల ప్రకారం, సెలెక్ట్ అయిన రోగులను హాస్పిటలకు తీసుకెళ్లడం, ఆపరేషన్ అనంతరం ఇంటికి చేర్చే వరకు అంతా ఉచితమే. అంతేకాక, శిబిరానికి వచ్చిన ప్రజలకు, వైద్యులకు ఉచిత భోజనం కూడా ఏర్పాటు చేస్తారు.

క్రీడలతోనే మానసిక ఉల్లాసం

ప్రజాశక్తి -కుప్పం: క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వాన్ని పెంపొందింపజేసి ఆరోగ్యాన్ని స్థాయని బీసీఎన్ విద్యాసంస్థల అధినేత బీసీ నాగరాజ్ పేర్కొన్నారు. కుప్పం ఇంజనీరింగ్ కళాశాలలో కుప్పం, గుడిపల్లి, శాంతిపురం, రామకుప్పం, వి కోట, పలమనేరు మండలాల పరిధిలో ఉన్న ఇంటర్మీడియట్ కళాశాలల సెకండియర్, పాలిటెక్నిక్ కళాశాల చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు. నాలుగో తేదీ నుండి ఆరవ తేదీ వరకు జరిగిన స్పోర్ట్స్ మీట్ ముగింపు కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. క్రీడల ద్వారా అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని, క్రీడలు వల్ల స్నేహబంధం నాయకత్వ లక్షణాలు బలపడు తాయన్నారు. క్రీడల్లో గెలు పోటములు సర్వసాధారణమని అయితే విద్యార్థులు క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన సూచించారు స్పోర్ట్స్ మీట్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు మెమొంటోళ్లతో పాటు క్యాష్ ప్రైస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ డా . సునీల్ రాజ్, సెక్రటరీ సాగర్ రాజ్, ప్రిన్సిపాల్ సుధాకర్ బాబు , వైస్ ప్రిన్సిపాల్ డా. భాస్కర్ , కో ఆర్డినేటర్ డా.శరవణ, ఫిజికల్ డైరెక్టర్ సతీష్,ఆధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా హాకింగ్స్ స్కూల్ వార్షికోత్సవం

ప్రజాశక్తి -కుప్పం: చదువుకు మించిన ఆస్తి లేదని బిడ్డలకు అత్యుత్తమ విద్యా ప్రమాణాలతో విద్యను అందించడం ద్వారా తల్లిదండ్రులు వారి జీవితాల్లో వెలుగులు నింపిన వారవుతారని హాకింగ్స్ స్కూల్ చైర్మన్ హఫీజ్ తెలిపారు. హాకింగ్స్ స్కూల్ ఏడవ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. చదువుతోపాటు విద్యార్థులకు సంస్కారం, క్రమశిక్షణ, కలలు, క్రీడల్లో ప్రత్యేక శిక్షణ ఇచ్చి ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా హాకింగ్స్ స్కూల్ ముందుకు సాగుతుం దన్నారు. అత్యుత్తమ విద్యా ప్రమాణాలతో ఆధునిక టెక్నాలజీని సద్వినియోగం చేసుకొని విద్యార్థులకు చదువులు చెబు తారని ప్రతి ఏడు తమ పాఠశాల విద్యార్థు లు ఎన్నో రంగాల్లో రాణిస్తున్నారని ఆయన విద్యార్థులను అభినందించారు. విద్యార్థుల ను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే గురుతల బాధ్యత గురువులతో పాటు తల్లిదండ్రుల పైన ఉందని ప్రతి విద్యార్థి తల్లిదండ్రి తమ బిడ్డల చదువులపై ఎప్పటికప్పుడు ప్రత్యేక శ్రద్ధ వహించాలని విశ్రాంత ప్రధానాచార్యులు, శాస్త్రవేత్త డాక్టర్ బి.కె జయ రాఘ వేంద్ర పేర్కొన్నారు.

అలరించిన జబర్దస్త్ టీం

హాకింగ్స్ స్కూల్ ఏడవ వార్షికోత్సవం సందర్భంగా జబర్దస్త్ టీం సభ్యులు బుల్లెట్ భాస్కర్, నరేష్, జితేందర్, హైమ సందడి చేశారు. కామెడీ స్కిట్లతోపాటు స్టెప్పు లతో అదరగొట్టారు. జబర్దస్త్ టీంకు తోడు పాఠశాల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.

అంబేద్కర్‌కు ఘన నివాళి

పుంగనూరు: అంబేద్కర్ 69వ వర్ధంతి స్థానిక అంబేద్కర్ సర్కిల్ లో శనివారం ఘనంగా నిర్వహించారు. వర్ధంతి కార్యక్రమం మండల కేంద్రంలో దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో బి నరసింహులు,ఎస్సీ, ఎస్టి విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు రాజు, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు నర్సింహులు, ఏపీ దళిత రాష్ట్ర సమితి అధ్యక్షుడు శంకరప్ప, ముత్యాల వెంకటరమణ (చిట్టి) వరగాని ప్రభాకర గంగులప్ప మార్లపల్లి మనీ పెంచుపల్లి కృష్ణప్ప పాల్గొన్నారు.

CHANGE OF NAME & DOB

I,**K DEEPA** is legally wedded spouse of JC-858729H, Rank-Sub(DMT). **K HEMAGIRI,** presently residing at **Village-** Padmavathi Nagar, **Post-** Bangaru palyam, **Mandal-**Bangarupalyam, **District**-Chittoor,**State**-Andhra Pradesh, Pin-517416 have changed my name from **KALUVA DEEPA** to **K DEEPA** and my date of birth also corrected from **23-07-1988** to **13-04-1989**

పలమనేరులో యువకుడి మృతి

ప్రజాశక్తి- పలమనేరు: పలమనేరులో ఓ యువకుడి మృతి కలకలం రేపింది. పట్టణంలోని బండ్ల వీధికి చెందిన మోహన్ కుమారుడు విష్ణు తేజ(28) వ్యవసాయ పనిముట్ల షాపు నిర్వహిస్తున్నాడు. నిన్న సాయంత్రం తన గదిలోకి వెళ్లాడు. ఎంతకీ బయటకు రాలేదు. ఫోన్ చేసినా స్పందించ లేదు. తలుపులు పగులగొట్టి చూడగా ఫ్యానుకు వేలాడుతూ కనిపించాడు. ఒంటిపై ఐదు కత్తిపోట్లు ఉండటంతో పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బస్ సర్వీసు ప్రారంభం

తవణంపల్లి: మండలం కామాలూరులో చిత్తూరు టు కామాలూరు బస్ సర్వీసును పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ శనివారం ప్రారంభించారు. ఇటీవల కామాలూరు గ్రామస్తులు ఎమ్మెల్యేను కలిసి బస్ సౌకర్యం లేనందున విద్యార్థులు, వృద్ధులు, మహిళల రాకపోకలకు ఇబ్బందిగా వుందని సమస్యను ఎమ్మెల్యేకి వివరించారు. ఎమ్మెల్యే వీలైనంత త్వరగా బస్ సర్వీసును ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు గంటలకు బస్ సర్వీసును శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తవణంపల్లి, ఐరాల మండల అధ్యక్షులు వెంకటేష్ చౌదరి, హరిబాబు నాయుడు, పారిశ్రామికవేత్త రఘురామ చౌదరి పాల్గొన్నారు.

ముగిసిన ఎన్ఎస్ఎస్ శిబిరం

ప్రజాశక్తి -సోమల: మండల కేంద్రమైన సోమల ప్రభుత్వ జూనియర్ కళాశాల లో విద్యాభ్యాసం చేస్తున్న 30 మంది విద్యార్థులు గత ఏడు రోజులుగా ఎస్ నడింపల్లిలో నిర్వహించిన ఎన్ఎస్ఎస్ శిబిరం శనివారం ముగిసింది. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ గౌతమ్ ముగింపు సమావేశంలో మాట్లాడుతూ ఏడు రోజులపాటు నిర్వహించిన ఎన్ఎస్ఎస్ శిబిరంలో విద్యార్థులు పరిసరాల పరిశుభ్రత వైద్య శిబిరం సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన తదితర అంశాలను ప్రజలకు వివరించి ప్రజల మన్నన పొందారని ప్రతి ఒక్క విద్యార్థి సేవాభావాన్ని పెంపొందించుకోవాలని కోరారు. అనంతరం విద్యార్థులకు తీపి మిఠాయిలు పంచిపెట్టి కార్యక్రమాన్ని ముగించారు.

తారు రోడ్డు ప్రారంభం

ప్రజాశక్తి -బంగారుపాలెం: మండలంలోని నలగంపల్లి జాతీయ రహదారి నుండి గ్రామానికి వెళ్లే దారిలోని తారు రోడ్డును శనివారం పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళి మోహన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రహదారి 30 లక్షలతో పూర్తి చేశామని ఈ రహదారి మీదుగా పలు గ్రామాలకు వెళ్లేందుకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ షీబా స్వామి దాస్, మండల గౌరవ అధ్యక్షులు జయప్రకాష్ నాయుడు, మండల టిడిపి అధ్యక్షులు ధరణి ప్రసాద్, మాజీ ఎంపీపీ సుచిత్ర, మాజీ ఏ ఏం సి చైర్మన్ జై చంద్ర నాయుడు పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి -వికోట : మండల కేంద్రం బీసీ బాలికల వసతి గృహంలోని బాలికలకు స్థానిక లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ తమింఖాన్ ఆధ్వర్యంలో శనివారం 200 మందికి దుప్పట్లు పంపిణీ చేశారు. వికోట ప్రాంతంలోని లయన్స్ క్లబ్ ఆఫ్ వెంకటగిరికోట గ్రేటర్ ఆధ్వర్యంలో శనివారం దుప్పట్ల పంపిణీ నిర్వహించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు తమీమ్ ఖాన్ నేతృత్వంలో, వికోటలో బాలికల వసతి గృహంతో పాటు , సంఘమిత్ర వృద్ధాశ్రమంను సందర్శించి క్లబ్ సభ్యులు, అక్కడ నివసిస్తున్న వృద్ధుల సంక్షేమం, ఆరోగ్యాన్ని గుర్తించి చలికాలం లో రక్షణను దృష్టిలో ఉంచుకొని దుప్పట్ల పంపిణీ చేశారు. ఇటీవల వీకోట ప్రాంతంలో ఉష్ణోగ్రతలు తగ్గిపోతుండడంతో వృద్ధులకు, బాలికలకు చలికాలం లో ఇబ్బందికరంగా మారకుండా ఉండేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు క్లబ్ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు తమీమ్ ఖాన్, క్లబ్ సెక్రటరీ ఇంద్రేష్ యాదవ్, ట్రెజరర్ సయ్యుద్ సాదాత్, ఎంఈఓ చంద్రశేఖర్, బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు లయన్ స్వామి కన్నన్ ఇతర సభ్యులు పాల్గొన్నారు.

Before The Principal District Judge Motor Accident Claims Tribunal : Nellore

M.V.O.P.No. 406 / 2025

1. R.Sandhya and 2 others - Claimants

Vs

1. S.Shaheed Ali and 6 others - Respondents

Notice to 1 st Respondent

S.Shaheed Ali, S/o S.Nowshad, (Driver of the Suzuki Swift Dzire Car) Resident of Gantaooru Village, Palamaner Mandal, Chittoor District.

పై నెంబరున క్లయిమెంట్స్ మీపై యాక్సిడెంట్ నష్టపరిహారము కోరుతూ పైన తెలిపిన కోర్టులో M.V.O.P. No. 406/2025 పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే31-12-2025** దికి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పైన తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవల సినది లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

తాటి కళ్యాణ్ కుమార్, బి.ఎ., బి.ఎల్.,
మేకపాటి శ్రీనివాసులు, బి.ఎ., ఎల్.ఎల్.బి.,
క్లయిమెంట్స్ తరపు న్యాయవాదులు, నెల్లూరు.

IN THE COURT OF THE CIVIL JUDGE (SENIOR DIVISION),PUTTUR
O. S. No. 16 of 2025

Between:
Smt. V.Manju Vani ...Plaintiff
And:
P.Bharathi and others ...Defendants

SUIT SUMMONS AND NOTICE TO THE RESPONDENTS/ DEFENDANTS 1 to 6

To,
1.P.Bharathi,W/o Late Anjaneyulu Reddy,
2.P.Madhukar S/o Late Anjaneyulu Reddy,
3.Minor P.M.Sushanth S/o T.Madhukar
4.Minor P.M.Thanish S/o T.Madhukar,
Minors represented by their natural Guardian next friend, father P.Madhukar.
5.P.Rohith S/o Late P.Bhanu Prakash,
6.P.Kusuma D/o Late Anjaneyulu Reddy W/o Hemanth Kumar,
Defendants/Respondents No.1 to 6 are residing at D.No. 1-23, Bommaiahpalli Village, Devalampeta Post, Vedurukuppam Mandal, Chittoor District.

The above suit **O.S.No. 16 of 2025** has been filed by the plaintiff for specific performance of contract and filed **I.A.No. 186 of 2025** for appointment of guardian for minor defendants / respondents No. 3 and 4 and also filed **I.A. No. 187 of 2025** for granting temporary injunction restraining the respondents/ defendants, from alienating the plaint/ petition schedule mentioned properties and the above Suit and I.As ares posted to **18.12.2025** for your appearance and that you are hereby requested to appear before the above said Hon'ble Court either in person or through advocate at about **10.30 AM on 18.12.2025**. Failing which the case will be decided on merits.

Sd/- **K.PURUSHOTHAM**
Advocate,Puttur

సమస్యలు పరిష్కరించండి

ఏపీ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం జేఏసీ

ప్రజాశక్తి -సోమల:(సదుం): ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు ఆరవ తేదీ నుండి చేపట్టనున్న ఆందోళన కార్యక్రమాలలో భాగంగా శనివారం సహకార సంఘం లోని సభ్యులు నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరయ్యారు. సదుం సహకార సంఘం సీఈవో రమణ మాట్లాడుతూ ఆరవ తేదీ నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరు కావడం, 8వ తేదీ జిల్లా పిఏసిఎస్ బ్యాంకుల వద్ద ధర్నా, సీఈఓ లకు వినతి, 16, 22, 29వ తేదీ లలో పలు రకాల ఆందోళనలు చేయడం , వచ్చే ఏడాది జనవరి 5వ తేదీ రిలే నిరాహార దీక్షలు చేయాలని జేఏసీ తీర్మానం చేసిందని తెలిపారు. 2019 వ సంవత్సరంలో ఇచ్చిన జీవో అమలకు నోచు కోకపోవడం ఎన్నిసార్లు విజ్ఞప్తులు చేసినా, పోరా టాలు చేసిన అధి కారులు స్పందించలేదని దీంతో జేఏసీ ఆందోళన కార్యక్రమాలకు కార్యాచరణ రూపొందిం చిందన్నారు. అందులో భాగం గా నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరైనట్లు తెలిపారు. ప్రభుత్వం తమ న్యాయ బద్ధమైన డిమాండ్లను పరిష్కరించి న్యాయం చేయాలని కోరారు.

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

ప్రజాశక్తి -విజయపురం (నగరి): రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని పలువురు పిలుపునిచ్చారు. డాక్టర్ అంబేద్కర్ 69వ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం విజయవాడలో అత్యద్భుతంగా నిర్మించిన బాబా సాహెబ్ డాక్టర్ అంబేద్కర్ 125 అడుగుల ఎత్తు విగ్రహం వద్ద జై భీమ్ సేన నాయకులు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవస్థాపకులు అధ్యక్షులు పవర్ రామచంద్రన్ మాట్లాడుతూ అంబేద్కర్ పుట్టుక బహుజనులకు వరం అన్నారు. ఆయన లేకుంటే బహుజనులు బానిసలుగానే కొనసాగివుంటారన్నారు. ఈ కార్యక్రమంలో నగరి నియోజకవర్గ కాంగ్రెస్ కోఆర్డినేటర్ కార్తికేయన్, జై భీమ్ సేన రాష్ట్ర నాయకులు ఎంజె బాబు, సుధాకర్, రఘు, పాల్, పలని తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీకళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ వేణుగోపాల్ మహాపరినివారణ దివస్ పురస్కరించుకొని నివాళులర్పించారు. కళాశాలలో అంబేద్కర్ చిత్రపటాన్ని ఏర్పాటుచేసి పూలదండలు వేసి పూజలు చేసి ఆయన రాజ్యాంగ రచన ద్వారా దేశప్రజలకు చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ క్లబ్ కోశాధికారి గిరీష్‌కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తవణంపల్లి: తవణంపల్లి మండల కేంద్రంలో ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గ 69వవర్ధంతిని పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తవణంపల్లి మండల ఎంపిడిఓ హరినాథ్ రెడ్డి, ఏవో రెడ్డి బాబు ఎస్సీ ఎస్టీ ఉద్యోగ సంఘ నాయకులు వినాయకం , ఉద్యోగస్తులు, బహుజన వాలంటరీ ఫోర్స్ మండల అధ్యక్షులు పి చంద్రబాబు, భాస్కర్, షణ్ముగం, డి చిన్నయ్య పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి ఘనమైన నివాళులు అర్పించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, భోజనం అందించారు.



కుప్పం:లో

కుప్పం: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఏ వర్గానికి కులానికి చెందిన వ్యక్తి కాదని అంబేద్కర్ అందరివాడిని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం పేర్కొన్నారు. అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం కుప్పం టిడిపి కార్యాలయం వద్ద నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి దళిత నేతలు కూటమి శ్రేణులు పూలమాలలు వేసి జోహార్లు ఘటించారు.ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యుడు శాంతారామ్, రెస్కో చైర్మన్ ప్రతాప్,కడ అడ్వైజర్ కమిటీ సభ్యులు రాజ్ కుమార్,సుగణమ్మ, రామచంద్ర,మున్సిపల్ చైర్మన్ సెల్వరాజ్,మాజీఎ ఎంసి చైర్మన్ సత్యేంద్ర శేఖర్, జనసేన నేత నరేష్, బిజెపి నేత తులసి నాథ్,కౌన్సిలర్లు జిమ్ దాము, జాకీర్, సోమశేఖర్, క్లస్టర్ ఇంచార్జ్ కన్నన్,విస్తరణ కమిటీ సభ్యుడు మంజునాథ్, కొత్తపేట ఇంచార్జ్ అప్పు, మునెప్ప, ఎల్లప్ప,పాల్గొన్నారు.

చిత్తూరు అర్బన్: భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 69 వ వర్ధంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ చిత్తూరు మండల కార్యదర్శి , కుర్చివేడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూత్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆర్ మనోగరన్ ఆధ్వర్యంలో చిత్తూరు మండలం కుర్చివేడు గ్రామంలో ఆయన విగ్రహానికి పూలమాలతో ఘన నివాళి అర్పించారు.

14న ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరం

ప్రజాశక్తి -కుప్పం: కుప్పం బి ఆర్ డి మల్టీ స్పెషాలిటీ లో ఈ నెల 14వ తేదీన ఉచిత సంతాన సాఫల్యత వైద్య శిబిరం నిర్వహించినట్లు బి ఆర్ డి ఆస్పత్రి మెడికల్ డైరెక్టర్ సురేష్ బాబు, సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ హరిత శనివారం తెలిపారు. బెంగళూరుకు చెందిన నోవా ఫెర్టిలైటి సెంటర్ సీనియర్ ఫెర్టిలైటి డాక్టర్ లావణ్య ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించడం జరుగు తుందని పిల్లలు లేక బాధ పడుతున్న వారు ఈ వైద్య శిబిరాన్ని సద్విని యోగం చేసుకో వాలని వారు పేర్కొ న్నా రు. ఐవిఎఫ్ రంగంలో అగ్రగా మిగా ఉన్న నోవా ఫెర్టిలైటి సెంటర్ ద్వారా అతి తక్కువ ధరకే ఐవిఎఫ్ ప్యాకేజీ అందిస్తామన్నారు.

కోటి సంతకాల ఉద్యమం వేగవంతం

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన సంతకాల సేకరణ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి మొగసాల కృష్ణమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించే ప్రయత్నాలు చేస్తుండడం అత్యంత ఆందోళనకర విషయం అని పేర్కొన్నారు. ప్రైవేటీకరణ జరిగితే పేద , మధ్యతరగతి విద్యార్థులకు వైద్య విద్య అందనంత దూరం అవుతుందని, ఫీజులు భారీగా పెరిగి సామాన్యులకు అందని ద్రాక్షే అవుతుందన్నారు. నాణ్యమైన వైద్య సేవలు ప్రజలకు అందుబాటులో ఉండవని,లక్షల కోట్ల విలువ చేసే ప్రజా ఆస్తులను ప్రైవేట్ చేతుల్లోకి వెళ్లనీయరాదని స్పష్టం చేశారు. ప్రజల నుంచి సేకరించే కోటి సంతకాలను మాజీ ముఖ్యమంత్రి, వైసిపి రాష్ట్ర అధ్యక్షులు వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర గవర్నర్‌కు సమర్పించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ మొగసాల రెడ్డప్ప, మొగసాల రాజు, వైస్ఎంపీపీలు నారాయణస్వామి, జై కుమార్ కార్తీక్, సర్పంచ్ వెంకటేష్, యూత్ ప్రెసిడెంట్ మహేష్, తబ్రేజ్ బాష, రమణారెడ్డి పాల్గొన్నారు.

పగలే వెన్నెల!

నిర్విరామంగా వెలుగుతున్న వీధిదీపాలు

ప్రజాశక్తి -బైరెడ్డిపల్లి: తీర్థం పంచాయతీ పరిధిలోని కాలనీలో కొన్ని నెలలుగా పగలే వీధిలైట్లు వెలుగు తున్నాయి. విద్యుత్ స్తంభాలపై అమర్చిన స్ట్రీట్ లైట్లు రాత్రి కాకుండా పగటిపూటే వెలుగుతుండడంతో ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం తరచూ విద్యుత్ ఆదా చేయాలని సూచిస్తున్న నేపథ్యంలో, అధికారులు మాత్రం ఈ సమస్యను పట్టించుకోవడం లేదని గ్రామస్తులు మండి పడుతున్నారు. పగలంతా దీపాలు వెలిగిపోవడం వల్ల అవసరం లేని విద్యుత్ వ ృథా అవుతున్నదని, ఎన్నిసార్లు సమాచారం ఇచ్చినా స్పందన లేక పోయిందని వారు తెలిపారు. ఇకనైనా సంబంధిత శాఖ అధికారులు జోక్యం చేసుకుని, వీధిలైట్లు రాత్రిపూట మాత్రమే వెలిగేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

పగలే వెలుగుతున్న విద్యుత్ దీపాలు

స్వామిత్వ సర్వేపై సమీక్ష

ప్రజాశక్తి- గంగాధరనెల్లూరు: గంగాధర నెల్లూరు మండలంలో నిర్వహిస్తున్న స్వామిత్వ సర్వేకు సంబంధించి అధికారులతో తహశీల్దారు శ్రీనివాసులు, ఎంపీడీవో మనోహర్ గౌడ్ శనివారం సమీక్షించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మండలం నందు ఎంపిక కాపాడిన 14 రెవెన్యూ గ్రామాలకు సంబంధించి స్వామిత్వ సర్వేలో ఇండ్లు, ఖాళీ స్థలాలు, గ్రామకంఠం భూములను గురించి వివరించారు. భూములకు సంబంధించి కాల్వ పోరంబోకు, చెరువు పోరంబోకు, రస్తా పోరంబోకు, వాగు పోరంబోకు, వాటికి సంబంధించి స్వామిత్వ సర్వే చేయకూడదని చెప్పారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఎంపీడీవోలు మురుగేషన్, శివయ్య, పలువురు పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, విలేజ్ సర్వేలు , ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి రామచంద్రన్

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : జై భీమ్ సేన రాష్ట్ర వ్యవస్థాపకులు, అధ్యక్షులు పవర్ పి.రామచంద్రన్ విజయవాడలో ఎపీ పిసిసి అధ్యక్షురాలు షర్మల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ముందుగా ఆయన విజయవాడలోని భారీ అంబేదర్ విగ్రహం వద్ద తన అనుచరులు జై భీమ్ సేన రాష్ట్ర నాయకులు ఎంజె బాబు, కెఎస్ రఘు, జై భీమ్ సుధాకర్ పాల్, నగరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ సికె కార్తికేయన్‌లతో కలిసి అంబేద్కర్‌కు నావాళి అర్పించారు. అనంతరం కాంగ్రెస్ కార్యాలయానికి చేరుకొని ఏపీ పిసిసి అధ్యక్షులు షర్మిలా రెడ్డి, జిల్లా డిసిసి అధ్యక్షులు భాస్కర్, సి కె కార్తికేయన్‌ల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

జూనియర్ కళాశాల సమస్యలు పరిష్కరించండి

ప్రజాశక్తి - పిచ్చాటూరు : అంబేద్క ఆదర్శప్రాయులని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పేర్కొన్నారు. శనివారం అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని పుత్తూరు, కార్వేటినగరం కూడలి వద్ద, నారాయణవనం బైపాస్ కూడలి వద్ద అంబేద్కర్ విగ్రహాలకు ఎమ్మెల్యే నివాళి అర్పించారు. అనంతరం తిరుపతి కలెక్టర్ కార్యాలయానికి చేరుకొని అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. తదుపరి బుచ్చినాయుడు కండ్రిగ మండలం, కుక్కం బాక్కం గ్రామానికి చెందిన బాధితుడు కే.బాబుకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.1.44 లక్షల చెక్కును కలెక్టర్ వెంకటేశ్వర్లు ద్వారా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పిచ్చాటూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రహరీ గోడ నిర్మాణం, అదనపు తరగతి గదులు, ఇతర సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే ఆదిమూలం కలెక్టర్‌ను కోరారు. కలెక్టర్ సానుకూలంగా ఉన్నట్లు తెలిపారు.

సిఐటియు అఖిలభారత మహాసభలకు తోడ్పాటునివ్వండి

ప్రజాశక్తి - సత్యవేడు: 31 నుంచి జరుగనున్న సిఐటియు అఖిల భారత మహాసభకు తోడ్పాటు ఇవ్వాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు మెలుగు రమేష్ సత్యవేడులో నిర్వహించిన మాస్ క్యాంపైన్‌లో స్థానిక ప్రజలను కోరారు. ఈ సందర్భంగా శనివారం మహాసభల గోడ పత్రికలను ఆవిష్కరించారు. కార్మికుల సమస్యలను చర్చించి సమరశీల పోరాటాలను చేపట్టేం దుకు విశాఖపట్నంలో 31 నుండి జనవరి 4 వరకు జరిగే సిఐటియు అఖిలభారత 18వ మహాసభలను నిర్వహించ నున్నట్లు తెలిపారు. కోటమిట్ట ప్రాంతంలో అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ సిఐటియు నాయకులు మెలుగు రమేష్ ఆధ్వర్యంలో ఇంటింటా కర పత్రాలను పంచిపెట్టి మాస్ కాంపైన్ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని తహశీల్దార్ కార్యాలయం వద్ద అంబేద్కర్ విగ్రహానికి నివాళి అర్పించారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు అరుణాచలం, మండల అధ్యక్షులు భాస్కర్, సత్యవేడు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి తిరుమలరెడ్డి, గ్రీన్ అంబాసిడర్స్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి మునస్వామి తదితరులు పాల్గొన్నారు.